డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

గణపురం అక్టోబర్ 3 : డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం మండలంలోని బుర్రకాయలగూడెంలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని డిజిటల్ సర్వేకు ఎంపిక చేసినట్లు చెప్పారు. పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డీవో మంగీలాల్‌ను నియమించామని తెలిపారు. ఇప్పటికే ఆరుగురు సభ్యులతో రెండు టీములు ఏర్పాటు చేశామని, అవసరం మేరకు అదనపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా ఫొటోలు తీయాలన్నారు. ఐదు రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఆర్ ఐలు పాషా, దేవేందర్ పాల్గొన్నారు.

సన్న రకం వడ్ల కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సన్నరకానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం ఆయన ఎస్పీ కిరణ్‌ఖరెతో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్యాడీ క్లీనర్లు, తూకపు యంత్రాలు, మాయిచ్చర్స్, టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో డీఎస్సీకి 589 మంది ఎంపికయ్యారని, వారికి 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ అవుతున్నదన్నారు. ఇప్పటి వరకు 197మందికి వెరిఫికేషన్ పూర్తయిందని, 5వ తేదీ వరకు అవకాశం ఉన్నందున ప్రక్రియను వేగవంతం చేయాలని డీఈవోను ఆదేశించారు. సమావేశంలో కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి శేఖర్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డీఆర్డీవో అవినాశ్, సహకార అధికారి వాలియానాయక్ పాల్గొన్నారు.

పాము కాటుకు బాలుడు మృతి

ఏటూరునాగారం, అక్టోబర్ 3 : మండలంలోని శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సుమన్-మానస దంపతుల కుమారుడు గగన్ (3)పాము కాటుకు గురై మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం గగన్ చిన్నబోయినపల్లిలోని వారి బంధువుల ఇంటికి వెళ్లాడు. కాగా, అక్కడ పాము కాటుకు గురయ్యాడు. దీంతో వెంటనే తల్లిదండ్రులు మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తీసుకుపోగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా, పోలీసులు కేసు నమోదు చేశారు. గగన్ మృతి విషయం తెలుసుకుని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకలమర్రి లక్ష్మీనర్సింహారావు విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ఎంజీఎంలో బీఆర్ఎస్ నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అంబులెన్స్‌లో మృతుడి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు.

మైనార్టీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎఫ్‌సీ) ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ క్రాష్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సీహెచ్ రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. వివరాలకు 99892 92091 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT: MANTHANI.
O. S. NO. 09 of 2017
Between:
Ravula Rajaiah ...Plaintiff
And
Karkuri Thirupathi ...Defendant.
To,
Karkuri Thirupathi, S/o Pedda Mallaiah, Occ: Agriculture, R/o C/o 1. Odelu, S/o Mallaiah H. no. 8-184, L.B Nagar. Bhupalpalli village, Mandal & District ...Defendant
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for recovery of amount of Rs.2,46,960/- against the defendant.That the said case is posted on 21.10.2024 for your appearance at 10.30 A.M before the said court. Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
//By Order of the Court//
Sd/- KVLN Hari Babu & B.ANJANEYULU
Advocate, Manthani
Cell: 9014222255

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly
Income 10,000/- for more details
Contact: Dr. Financial Consultants.
8106826332, 9391665516.
NT-333073

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

త్వరలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం

- ములుగు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి పలు పనులకు శంకుస్థాపన

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

ములుగురూరల్/మంగపేట, అక్టోబర్ 3 : రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతోపాటు సొంత ఇంటి కలను నెరవేరుస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లాలో ఆమె పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ నుంచి ఎరుకల వాడ వరకు రూ.80లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. మంగపేట మండల కేంద్రంలో రూ.52లక్షల నిధులతో నిర్మించబోయే నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి మంత్రి సీతక్క ఆర్టీసీ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యం గురువారం నిర్వహించిన పోషణ్- మా సంబురాల జిల్లా స్థాయి ముగింపు వేడుక కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్‌బీ శాఖల ద్వారా రూ.140కోట్లతో రోడ్డు పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు పనులను రెండు, మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఇటీవల రూ.33కోట్లతో జంగాలపల్లి నుంచి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నియోజకవర్గానికి 5వేల ఇండ్లను మంజూరీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో నిరుపేదలకు రూ.5లక్షలతో ఇందిరమ్మ పేరుతో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులకు అందజేస్తామన్నారు. మంగపేట మండలంలోని గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను దసరా తరువాత ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మల్లూరు ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ మంత్రి సురేఖ ద్వారా రూ.కోటి20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. మంగపేటలో 13మంది గర్భిణులకు మంత్రి చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం మంత్రి, కలెక్టర్, మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట ఇన్‌చా ర్జి అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీర భద్రం, ఆర్టీసీ ఆర్ఎం విజయభాను, డిప్యూటీ మేనేజర్ భానుకిరణ్, డీఎం జ్యోత్స్న, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, మండల ప్రత్యేక అధికారి తుల రవి, సీడీపీవోలు ప్రేమలత, మల్లీశ్వరి, ముత్తమ్మ, ఎంపీడీవో భద్రు, ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం వీసీలో పాల్గొన్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం : రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంగపేటలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క ఏటూరునాగారం ఐటీడీఏ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నవడ్లకు క్వింటాళ్లకు రూ.500బోనస్, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అనంతరం అపాయింటు ఆర్డర్లు పంపిణీ చేయడంపై లాంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పాల్గొనగా ఐటీడీఏ కార్యాలయం నుంచి మంత్రి సీతక్కతో కలెక్టర్ టీఎస్ దివాకర్ పాల్గొన్నారు.

ఫోన్ కాల్స్‌తో మోసపోవద్దు

ములుగురూరల్, అక్టోబర్ 3 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగాలు ఉన్నాయని ఫోన్‌లు చేసే వారిని నమ్మి మోసపోవద్దని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 9836330846గల నంబర్ నుంచి నిరుద్యోగ యువతీ,యువకులకు ఫోన్ చేసి ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన పోస్టు కానీ, ప్రస్తుతం పనిచేస్తున్న వారిలో ఏదైనా ఖాళీ ఉంటే నిబంధన మేరకు జిల్లా ఎంపిక కమిటీ, జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి పోస్టులను భర్తీ చేస్తామన్నారు. పోస్టుల విషయంలో డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఎవరైనా ఉంటే తన కార్యాలయంలో దరఖాస్తు చేస్తే మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

రాష్ట్ర రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు

పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న రోడ్డు

వాజేడు, అక్టోబర్ 3 : మండలంలోని ఆర్‌గుంటపల్లి నుంచి జగన్నాథపురం వై జంక్షన్ వరకు ఉన్న రాష్ట్ర రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. దీంతో రాత్రి సమయాల్లో వచ్చే వాహనాలకు పక్క నుంచి ఏం వస్తున్నాయో గుర్తించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు లేదా గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

'నమస్తే' కథనానికి స్పందన

పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జీపీ సిబ్బంది

మహదేవపూర్, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. బుధవారం 'నమస్తే తెలంగాణ'లో 'రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు' కథనానికి అధికారులు స్పందించారు. డీఎల్‌పీవో వీరభద్రయ్య ఆదేశాల మేరకు గురువారం జీపీ కార్యదర్శి కల్పన సిబ్బందితో మొక్కలను తొలగించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహా చండీయాగం

పూజలు చేస్తున్న గండ్ర జ్యోతి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాచండీయాగం నిర్వహించారు. యాగంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొని గణపతి పూజ, కలశ పూజ, అగ్నిమథనం చేసి హోమం నిర్వహించారు.

ఆలయానికి వంట పాత్రల అందజేత

వంట గిన్నెలను అందిస్తున్న దాత

గోవిందరావుపేట, అక్టోబర్ 3 : మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి గాను అదే గ్రామానికి చెందిన ఆల్ల సాంబయ్య, ఆయన భార్య ఉషారాణి జ్ఞాపకార్థం రూ.15వేల విలువ చేసే వంట గిన్నెలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీఎంకే గాంధీకి అందించారు. కార్యక్రమంలో మాచినేని రాధాకృష్ణ, సత్యనారాయణ, సదానందం, రామకృష్ణ, వంశీతోపాటు భక్తులు పాల్గొన్నారు.

పెసా గ్రామ సభ

తాడ్వాయి, అక్టోబర్ 3 : మండలంలోని మేడారం జీపీ కార్యాలయంలో పెసా గ్రామ సభను తహసీల్దార్, గ్రామ స్పెషల్ అధికారి తోట రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. గ్రామస్తులు సభలో పేర్కొన్న అంశాల అమలుకు సహకరించాలని కోరారు. మాజీ సర్పంచ్‌బాబురావు, పీసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమాజం తలదించుకునేలా సురేఖ వ్యాఖ్యలు

బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ, అక్టోబర్ 3 : మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గురువారం పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జ్యోతి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్, మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎవరో సోషల్‌మీడియాలో ప్రశ్నిస్తే దానిని మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసిందని నిందలు వేయడం సరికాదన్నారు. సినిమా రంగాన్ని రాజకీయాల్లోకి లాగి సమంత, నాగచైతన్యలు కేటీఆర్ వల్లే విడిపోయారని సురేఖ అనడం సిగ్గుచేటన్నారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మంత్రి మాట్లాడాల్సిన మాటలు కావన్నారు. సాటి మహిళగా ఓ సినిమా హీరోయిన్‌పై, పేదల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు కేటీఆర్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు సరికావన్నారు. ఎన్ కన్వెన్షన్‌కు పర్మిషన్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే, కూల్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. సీఎం అన్నకు నోటీసులు, పేదలకు వార్నింగులు ఇచ్చి కనీసం సమయం ఇవ్వకుండా ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేయిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పాలనలో లైంగికదాడులు పెరిగిపోయాయని, పోలీసులను వాటిని తగ్గించే పనికి వినియోగించుకోవాలే కానీ, పేద ప్రజల ఇండ్ల కూల్చడానికి కాదన్నారు. మంత్రి కొండా సురేఖ కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని జ్యోతి డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, కౌన్సిలర్ ఎం మురళీధర్, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, బీఆర్ఎస్ నాయకులు మాడ హరీశ్‌రెడ్డి, కరీం, సింగనవేణి చిరంజీవి, యుగేంద్రాచారి, సిద్ధు, శ్రీరామ్ పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

ఏటూరునాగారం : అమ్మవారిని మండపం వద్దకు తీసుకెళ్తున్న భక్తులు

గోవిందరావుపేట/వెంకటాపురం(నూగూరు)/ ఏటూరునాగారం/ కృష్ణకాలనీ/ మహదేవపూర్/ కాటారం, అక్టోబర్ 3 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీలు సుందరంగా అలంకరించిన మండపాల్లో అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

ఫర్టిలైజర్ షాపు ఆకస్మిక తనిఖీ

కాటారం, అక్టోబర్ 3 : మండలకేంద్రంలోని క్రాంతి కుమార్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాపును మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూ.1.42 లక్షల సరియైన పత్రాలు లేని పురుగుల మందు అమ్మకాలను 15 రోజుల పాటు నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే దుకాణానికి అనుబంధంగా ఉన్న గోదాంను ఎస్సై అభినవ్‌తో కలిసి తనిఖీ చేశారు. అంతకుముందు మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు రత్న రామచంద్రం కాటారాం పోలీస్ స్టేషన్‌లో తనకు గడువు ముగిసిన పురుగుల మందు విక్రయించడంతో పంట నష్టం వాటిల్లిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. రైతు పొలం వద్దకు వెళ్లి పరిశీలించి కొంతమేర నష్టం వాటిల్లిందని గుర్తించారు. వారి వెంట ఏఈవోలు రాజన్న, సరిత, శివకుమార్, ప్రవళిక ఉన్నారు.

గురువుకు పూర్వ విద్యార్థుల సన్మానం

గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మల్హర్, అక్టోబర్ 3 : మండలంలోని తాడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మల్క భాస్కర్‌రావును గురువారం పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమను ఈ స్థాయికి తీసుకొచ్చిన మాస్టారు ఉద్యోగ విరమణ పొందారని తెలుసుకొని ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులంతా తాడిచెర్లకు వచ్చి గురువును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థి మల్క రాంకిషన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఎల్ రాజయ్య, రాజేశ్వర్‌రావు, కృష్ణమాచారి, ప్రస్తుత హెచ్ఎం రాంబాబు, లెక్చరర్ ఎస్ రాజయ్య, మధుసూదన్‌రావు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వయో వృద్ధులు సమాజానికి విలువైన వారు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : వయోవృద్ధులు సమాజానికి ఎంతో విలువైన వారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఐడీపోసీ కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించగా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. వయో వృద్ధుల అనుభవాలు, విజ్ఞానం యువతకు మార్గనిర్దేశకమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు సంక్షేమ అధికారికి, టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సంక్షేమ శాఖ ద్వారా అమృత వర్షిణి వయో వృద్ధుల ఆశ్రమానికి టీవీని విరాళంగా అందజేశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు 8,310 దరఖాస్తులు

జిల్లాలో 8,310 మంది ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేయగా 982 దరఖాస్తులు విచారణ పూర్తయిందని, మిగతా 7,328 దరఖాస్తుల విచారణ ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దరఖాస్తులలో ఎవరైనా డాక్యుమెంట్లు పోర్టల్‌లో అప్లోడ్ చేయనట్లయితే ప్రభుత్వం తిరిగి మొబైల్, మీ సేవ కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. విచారణ ప్రక్రియ నిర్వహణకు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా 56 టీములు ఏర్పాటు చేశామన్నారు. అలాగే హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేయనున్న యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శస్త్ర చికిత్సల అనంతరం కుక్కలు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆపరేషన్ తర్వాత కుక్కలను విడిగా ఉంచేందుకు ఐరన్ కేజ్ సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో అదన పు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీపీవో నారాయణరావు, అమృత వర్షిణి వయో వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు శ్యాం ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకట రాణి, కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

కృష్ణకాలనీ : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్ కాంట్రాక్టర్లకు సూచించారు. గురువారం ఆయన మున్సిపల్ పరిధి 15, 18, 19, 20, 21, 22 వార్డులైన కాకతీయ కాలనీ, ఎల్బీ నగర్, శాంతి నగర్, హనుమాన్ నగర్, జంగేడు, బానోత్ వీధి కాలనీల్లో రూ.1.76 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జడ్పీ సీఈవో, అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే బానోత్ వీధి, హనుమాన్ నగర్ కాలనీల్లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, కమిషనర్ రాజేశ్వర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీలో 13 మందికి అడ్మిషన్లు

ములుగురూరల్, అక్టోబర్ 3 : సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తుల స్వీకరించినట్లు ఎగ్జామినేషన్ కంట్రోలర్ తుకారామ్ బుధవారం తెలిపారు. బీఏ హానర్స్ ఇంగ్లిష్‌లో 24 ఖాళీలు ఉండగా 8 మంది, బీఏ హానర్స్ ఎకనామిక్స్‌లో 23 సీట్లు ఖాళీ ఉండగా ఐదుగురు అడ్మిషన్లు పొందినట్లు తెలిపారు. మిగిలిన సీట్లకు ఈ నెల 11 వరకు గడువు ఉందని, అడ్మిషన్లు పూర్తయిన అనంతరం ఈ నెల 14న క్లాస్‌లు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు 9959090799ను సంప్రదించాలని సూచించారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్ సెంటర్ పరిశీలన

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూసుకోవాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకుడు రాజీవ్ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరుగుతున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తున్న అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 5 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావచ్చని తెలిపారు. ఆయన వెంట డీఈవో రాజేందర్, కో-ఆర్డినేటర్స్ రాజగోపాల్, లక్ష్మణ్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, కుసుమ కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ములుగులో రావణ వధ స్థల పరిశీలన

ములుగురూరల్, అక్టోబర్ 3 : ములుగు జిల్లా కేంద్రంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా చేపట్టనున్న రావణ వధ స్థలాన్ని, చేపడుతున్న పనులను ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను కమిటీ సభ్యులు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక, అ